క్లుప్తంగా

దరఖాస్తులు ఆహ్వానం

సిరిసిల్లటౌన్: మహాత్మా జ్యోతిబా పూలే డిగ్రీ కళాశాలలో మూడు కోర్సులకు ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎల్లారెడ్డిపేట ఎంజేపీటీబీసీడబ్ల్యూ ప్రిన్సిపాల్ కే. వీర ప్రభాకర్ తెలిపారు. 2024–25 విద్యా సంవత్సరానికి ఆంగ్ల మాధ్యమం బీఎస్సీ(ఎంపీసీఎస్), బీఎస్సీ(బీజడ్‌సి), బీకామ్(సీఏ) గ్రూపుల్లో సీట్లు ఖాళీగా ఉన్నాయని అర్హులైనవారు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. గురువారం నుంచి 8వ వరకు విద్యార్థులు సర్టిఫికెట్లు, ధ్రువపత్రాలతో కళాశాలలో స్పాట్ అడ్మిషన్లను పొంద వచ్చన్నారు. ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీలో ఉత్తీర్ణులైన విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రిజర్వేషన్లు, మెరిట్ ప్రకారం సీట్లు కేటాయిస్తామని వెల్లడించారు.

ఘనంగా డాక్టర్స్ డే



వైద్యురాలిని సన్మానిస్తున్న సీనియర్ సిటిజన్స్

సిరిసిల్లకల్చరల్: డాక్టర్స్ డే సందర్భంగా సిరిసిల్ల సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో స్థానిక వైద్యులను ఘనంగా సన్మానించారు. బుధవారం స్థానిక ఆర్థోపెడిక్ డాక్టర్ రాజేందర్, చెస్ట్ స్పెషలిస్ట్ డాక్టర్ చందనను శాలువాతో సత్కరించారు. సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చేపూరి బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శి జనపాల శంకరయ్య, గౌరిశెట్టి ఆనందం, దొంత దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

కోడెల కోసం దరఖాస్తులు

వేములవాడ: వేములవాడ రాజన్న గోశాల నుంచి రైతులకు నేరుగా నిజకోడెలను అప్పగిస్తుండగా వేములవాడ, సిరిసిల్ల నియోజకవర్గాల నుంచి రైతులు పెద్దఎత్తున ఈవో కార్యాలయానికి చేరుకుని దరఖాస్తులు చేసుకుంటున్నారు. బుధవారం 15 దరఖాస్తులు వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈనెల 1న కలెక్టర్ కార్యాలయంలో రూపొందించిన విధి విధానాల ఆధారంగానే రైతులకు నిజకోడెలు అప్పగించనున్నట్లు ఈవో వినోద్‌రెడ్డి పేర్కొన్నారు.

గోశాల పశువైద్యాధికారిగా ప్రశాంత్

పశువైద్యాధికారి ప్రశాంత్‌కు గోశాల అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీచేసినట్లు ఈవో వినోద్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే ఇద్దరు వెటర్నరీ అసిస్టెంట్లకు దేవస్థానం తరఫున వేతనాలు చెల్లిస్తున్నామనీ, వెటర్నరీ అధికారులు, సిబ్బంది ఉండేందుకు ప్రత్యేక షెడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

నియామకం



నియామకపత్రం అందుకుంటున్న సురేశ్

కోనరావుపేట: తెలంగాణ ముదిరాజ్ మహాసభ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మండలంలోని ధర్మారంకు చెందిన అన్న బోయిన సురేశ్ నియామకమయ్యారు. మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పండుగ బాలు నియామకపత్రం అందించారు.

బీమా చెక్కు అందజేత



బీమా చెక్కు అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేటకు చెందిన పెంటం కుమార్ కొన్ని నెలల క్రితం బైక్ ప్రమాదంలో మృతిచెందాడు. కుమార్ బీఆర్‌ఎస్ సభ్యత్వం తీసుకోవడంతో రూ.2లక్షల ప్రమాద బీమా చెక్కును బుధవారం స్థానిక జెడ్పీటీసీ ఆఫీస్‌లో మృతుని భార్య సోనీకి అందజేశారు. పార్టీ మండలాధ్యక్షుడు వరుస కృష్ణహరి, ఎంపీపీ పిల్లి రేణుక, సింగిల్ విండో అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి, నాయకులు సందీప్, నేవూరి వెంకటనరసింహారెడ్డి, ఎంపీటీసీలు పందిర్ల నాగరాణి, అనసూయ, తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

ఎల్లారెడ్డిపేట: సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గురువులను సముచిత రీతిలో గౌరవించిందని ఉపదేశ సంఘాల ప్రతినిధులు మర్వాడి గంగారాజు, కదిరే శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండలకేంద్రంలోని పాత బస్టాండ్‌లో బుధవారం ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు బండారి బాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డిపో మేనేజర్‌కు వినతి

చందుర్తి: మండలంలోని బండపల్లి, ఎన్గల్ గ్రామాల మీదుగా మండలకేంద్రానికి ఆర్టీసీ బస్సులను నడపాలని కోరుతూ వేములవాడ డిపో మేనేజర్ మురళీకృష్ణకు బీజేవైఎం మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం అందించారు. శ్రీకాంత్ మాట్లాడుతూ వివిధ పనుల నిమిత్తం మండలకేంద్రానికి వెళ్లాలంటే బస్సులు లేక వేములవాడ మీదుగా మండలకేంద్రానికి వెళ్లాల్సి వస్తోందన్నారు. ఈ ప్రాంత ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బస్సులను నడిపించాలని కోరారు.

డేంజర్ స్పాట్స్..

- యమపాశాలుగా మలుపులు
- అతివేగం.. అజాగ్రత్తతో రోడ్డు ప్రమాదాలు
- నెల వ్యవధిలో 11 సంఘటనలు
- ముగ్గురు మృతి.. 19 మందికి గాయాలు
- రోడ్డున పడుతున్న కుటుంబాలు
- కనిపించని హెచ్చరిక బోర్డులు



రాగట్లపల్లి శివారులో మలుపు



వెంకటాపూర్ శివారులోని అతి ప్రమాదకరమైన మలుపు ఇది. వారంలో రెండు, మూడు ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి. ఈ మలుపును ప్రయాణికులు డేంజర్ స్పాట్‌గా భావిస్తారు. రెండు సంఘటనల్లో గతంలో ఇద్దరు మరణించిన సందర్భాలున్నాయి. సిరిసిల్ల–కామారెడ్డి ప్రధాన రహదారిపైనే ఉన్న ఈ మలుపు వద్ద కనీసం హెచ్చరిక బోర్డులు లేవు. ఈ రహదారి వెంట ఉన్న మలుపులతోపాటు సిరిసిల్ల–కరీంనగర్ రహదారిపై కూడా కనీస రక్షణ చర్యలు చేపట్టడం లేదు. దీంతో విలువైన ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి.

ఎల్లారెడ్డిపేట: ప్రమాదకర రోడ్లతో విలువైన ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. అతివేగం, అజాగ్రత్తతో జరుగుతున్న ప్రమాదాలతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. మద్యం తాగి వాహనాలు నడపడం, అతివేగంతో ఇసుక రవాణా వాహనాలు, భారీ వాహనాలతో ఇటీవల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి. మలుపుల వద్ద అధికారులు కనీసం రక్షణ చర్యలు చేపట్టడం లేదు. మండలంలో నెలరోజుల వ్యవధిలో 11 రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఇందులో ముగ్గురు చనిపోగా, 19 మంది గాయపడ్డారు. 6 ప్రమాదాలు ఇసుక ట్రాక్టర్లతోనే జరగడం గమనార్హం. గాయపడిన వారిలో ఎక్కువమంది అంగవైకల్యం పొందారు. మండలంలో నిత్యం ఏదో ఒక మూలన ప్రమాదాలకు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా రాచర్లగొల్లపల్లిలో శివారులో మలుపు వద్ద ఆటో బోల్తా పడిన ఘటనలో బొట్టు చంద్రవ్వ అనే వృద్ధురాలు అక్కడికక్కడే మరణించగా, ఆరుగురు గాయపడ్డారు.

ప్రమాదకర మలుపులివే..

- జిల్లాలోని కామారెడ్డి–కరీంనగర్ ప్రధాన రహదారిపై ప్రమాదకర మలుపులు పెద్దమ్మస్టేజీ, సముద్రలింగాపూర్, రాచర్లగొల్లపల్లి, రాగట్లపల్లి, వెంకటాపూర్, పెద్దూరు, సర్దాపూర్, సిరిసిల్ల బైపాస్, చంద్రంపేటఎక్స్‌రోడ్డు, వేములవాడ కమాన్, నాంపల్లిగుట్ట, కొదురుపాక, వెంకట్రావుపల్లి.
- సిరిసిల్ల–సిద్దిపేట మార్గంలో తంగళ్లపల్లి, పద్మనగర్ శివారులోని పెట్రోల్‌బంక్ వద్ద, జిల్లెల్ల.
- జిల్లాలోని అంతర్గత రహదారుల్లో కంచర్ల, వీర్నపల్లి సబ్‌స్టేషన్లు, ముస్తాబాద్ శివారులో రెండుబోట్ల, ఎల్లారెడ్డిపేట బైపాస్ రోడ్డు.
- వేములవాడ–కోరుట్ల రహదారిలో చందుర్తి మలుపు, రుద్రంగి శివారు, కథలాపూర్‌లో రెండుబోట్ల అత్యంత ప్రమాదకరమైన మలుపులున్నాయి.
- ఈ మార్గాల్లో ఎక్కడ కూడా హెచ్చరిక బోర్డులు, ఎలాంటి రక్షణ చర్యలు గానీ అధికారులు తీసుకోలేదు.

నెలరోజుల్లో 11 ప్రమాదాలు

మండలంలో నెలరోజుల వ్యవధిలో పోలీసుల రికార్డుల ప్రకారం 11 ప్రమాదాలు జరగగా.. ముగ్గురు మృతిచెందారు. 19 మంది గాయాల పాలయ్యారు. కొన్ని ప్రమాదాల్లో ప్రాణాలు పోతే తప్ప పోలీసుల దృష్టికి వచ్చే అవకాశాలుండవు. కుటుంబ పోషణ కోసం వివిధ పనులరీత్యా బయటకు వెళ్తున్న వారు రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోవడంతో బాధిత కుటుంబాలు వీధిన పడుతున్నాయి. మండలవ్యాప్తంగా ముగ్గురు ఒకే నెలలో రోడ్డు ప్రమాదాల్లో మరణించగా ఆ కుటుంబాలకు చెందిన సుమారు 10 మంది చిన్నారులు, తల్లిదండ్రులు అనాథలయ్యారు. పిల్లలను చదివించే స్థోమత లేక వారు కూలీలుగా మారిపోతున్నారు. కుటుంబ పెద్దల మరణంతో పలు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు మరిన్ని చర్యలతోపాటు రోడ్డు రవాణా శాఖ అధికారులు మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి ప్రమాదబారిన పడకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

పట్టించుకోని అధికారులు



అతి ప్రమాదకరమైన మలుపులు ఉన్నచోట అధికారులు కనీస రక్షణ చర్యలు తీసుకోవడం లేదు. మలుపుల వద్ద రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేస్తే రాత్రి సులువుగా గుర్తుపట్టే అవకాశముంటుంది. ఈ మార్గాల్లో కొత్తవారు ప్రయాణించినప్పుడు మలుపులు తెలియక ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు ఇప్పటికైనా స్పందించి రక్షణ చర్యలు చేపట్టాలి.

– పొన్నాల తిరుపతిరెడ్డి, వెంకటాపూర్

అతివేగంతోనే ప్రమాదాలు



మద్యంతాగి అతివేగంగా వాహనాలు నడపడంతోనే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ డ్రంకెన్ డ్రైవ్ ప్రతిరోజూ నిర్వహిస్తోంది. మలుపులవద్ద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఆర్‌అండ్‌బీ శాఖకు విన్నవించాం. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలు తగ్గుతాయి. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి.

– రమాకాంత్, ఎస్సై, ఎల్లారెడ్డిపేట

భూముల పంచాయితీల్లో తలదూర్చొద్దు



మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్

వేములవాడరూరల్: గ్రామాల్లో సివిల్ పంచాయితీల్లో గ్రామ పెద్దలు తలదూర్చకుండా కుల సంఘ సమస్యలను గ్రామంలోనే పరిష్కరించుకోవాలని వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ సూచించారు. వేములవాడ మండలంలోని నాగాయపల్లి గ్రామంలో ఆయన గ్రామస్తులతో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ పంచాయతీలకు గ్రామ పెద్దలు దూరంగా ఉండాలని, యువత మత్తుకు బానిస కాకుండా ఎప్పటికప్పుడు వారిపై దృష్టి పెట్టాలన్నారు. ఎస్సై మారుతి, నాయకులు రొండి రాజు, గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ భవనం ప్రారంభం



తంగళ్లపల్లి: మండలకేంద్రంలో రూ.14.85 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రెస్‌క్లబ్ నూతన భవనాన్ని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎంపీపీ పడిగెల మానస, జెడ్పీటీసీ పూర్మాని మంజులతో కలిసి ప్రారంభించారు. ఎంపీటీసీ అంతయ్య, బైరినేని రాము, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, తహసీల్దార్ వెంకటలక్ష్మి, ఎంపీవో జోగం రాజు, పీఆర్ ఏఈ సుమన్, కాంగ్రెస్ నాయకులు సంగీతం శ్రీనివాస్, గడ్డం నర్సయ్య, పూర్మాని రాంలింగా రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు రామ్మోహన్, మాట్ల మధు, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఆంజనేయులు, కోశాధికారి పరుశ రాములు, తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ చైర్‌పర్సన్ దంపతులకు సన్మానం



వేములవాడ: ఈనెల 4న జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ–రాఘవరెడ్డి పదవి విరమణ పొందనున్నారు. ఈమేరకు వేములవాడ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి–రాజు దంపతులు బుధవారం సిరిసిల్లలో ఘనంగా సన్మానించారు.

ఎన్నారైల చేయూత

కోనరావుపేట: మండలంలోని నిమ్మపల్లి గ్రామానికి చెందిన విక్కుర్తి ఎల్లయ్య గత నెలలో దుబాయిలో మృతిచెందగా బాధిత కుటుంబానికి గ్రామానికి చెందిన ఎన్నారైలు తమవంతు సాయం అందించారు. రూ. 1లక్షా 17,900లతో పాటు గ్రామంలోని ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జమఅయిన రూ. 68,800 కలిపి మొత్తం రూ. 1,81,700లను వారి కుటుంబ సభ్యుల పేరిట బ్యాంకులో డిపాజిట్ చేసి బాండ్లను అందజేశారు.

సంక్షిప్త వార్తలు

ఘనంగా పోచమ్మ బోనాలు

వేములవాడ: వేములవాడ పట్టణంలో పోచమ్మ బోనాల పండుగ సందర్భంగా గాంధీనగర్, 19వ వార్డు అంబేడ్కర్‌నగర్ మహిళలతో పండుగలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, కౌన్సిలర్ కుమ్మరి శిరీష, మాజీ ఎంపీపీ కుమ్మరి సరస్వతి, బీజేపీ నాయకులు కుమ్మరి శంకర్‌లు బుధవారం పాల్గొన్నారు. వర్షాలు సకాలంలో కురవాలని మొక్కులు చెల్లించుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో దంపతులకు గాయాలు

ఎల్లారెడ్డిపేట: కోరుట్లపేటలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులు తీవ్రంగా గాయపడ్డారు. మండల కేంద్రానికి చెందిన శివరాత్రి రవి–లలిత దంపతులు బైక్‌పై ముస్తాబాద్ మండలం పోతుగల్‌కు వెళ్లి రాత్రి తిరిగి వస్తున్నారు. కోరుట్లపేట గాంధీ విగ్రహం వద్ద గుర్తు తెలియని ఓ ద్విచక్ర వాహనదారుడు ఇనుపచువ్వను తీసుకెళ్తుండగా.. వీరి బైక్‌కు తగిలింది. దీంతో వాహనం అదుపుతప్పి కిందపడడంతో లలిత తీవ్రంగా, రవి స్వల్పంగా గాయపడ్డారు. క్షతగాత్రులను మండలకేంద్రంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

దేవయ్య సేవలు మరువలేనివి

ఎల్లారెడ్డిపేట: విద్యాభివృద్ధిలో స్వీపర్‌గా ఉపాధ్యాయుడిగా దరిపెల్లి దేవయ్య చేసిన సేవలను మర్చిపోలేరని జిల్లా కుమ్మర సంఘం అధ్యక్షుడు రాధారపు శంకర్ అన్నారు. మండలంలోని నారాయణపూర్‌లోని స్వగృహంలో దేవయ్య దంపతులను ఘనంగా సన్మానించారు. శంకర్ మాట్లాడుతూ.. నలభై ఏళ్లుగా స్వీపర్‌గా సేవలందించారన్నారు. దేవయ్య సేవలను గుర్తించి పూర్వ విద్యార్థులు రూ.50వేలు అందించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం దేవయ్య కుటుంబానికి ఆర్థికసాయం అందించాలన్నారు. దరిపెల్లి రమేశ్, రాపోలు బాబు, భాస్కర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గృహోపకరణాలు దగ్ధం

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కిషన్‌దాస్‌పేటలో మంగళవారం రాత్రి హై వోల్టేజీ విద్యుత్‌తో ఇళ్లలోని గృహోపకరణాలు దగ్ధమయ్యాయి. గ్రామంలోని డాక్టర్ దేవేందర్, పెంటం మైసయ్య, పెంటం దేవయ్య, గాజుల దేవదాస్, మహమ్మద్ దర్వేశ్ ఇళ్లలో హై వోల్టేజీ విద్యుత్ సరఫరా కావడంతో ఇంట్లోని ఫ్యాన్లు, కూలర్లు, ఫ్రిడ్జ్‌లు కాలిపోయాయి. దీంతో సుమారు రూ. లక్ష వరకు నష్టం వాటిల్లింది. దీనిపై సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎండీలకు ఫిర్యాదు చేయనున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

ఉపాధ్యాయునికి ఘన స్వాగతం

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని కిషన్‌దాస్‌పేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు నూతనంగా వచ్చిన ఉపాధ్యాయుడు మిట్టపల్లి ప్రశాంత్‌కు స్థానిక నాయకులు, విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ప్రశాంత్ గత 14 ఏళ్లపాటు ఇదే మండలంలోని నారాయణపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేసి బదిలీపై ఇక్కడికి వచ్చారు. మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాలరాజుయాదవ్‌తోపాటు విద్యార్థులు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్, అంజలి ఉన్నారు.

బదిలీపై వెళ్తున్న.. ఉపాధ్యాయురాళ్లకు సన్మానం

చందుర్తి: మండలంలోని లింగంపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ముగ్గురు ఉపాధ్యాయురాళ్లు బదిలీపై వెళ్తుండగా ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి, లింగంపేట ఎంపీటీసీ సభ్యులు పెగ్గర్ల రమేశ్‌రావు బుధవారం ఘనంగా సన్మానించారు. పాఠశాలలో పని చేస్తున్న కవిత, అనిత, జయమ్మ ఉపాధ్యాయురాళ్లకు ప్రమోషన్ రావడంతో బదిలీపై వెళ్తున్నారు.



బోయినపల్లి: ఎంపీపీ వేణుగోపాల్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న తహసీల్దార్ పుష్పలత



ఎల్లారెడ్డిపేట: ఎంపీటీసీలను సన్మానిస్తున్న నాయకులు



వేములవాడరూరల్: మాట్లాడుతున్న ఎంపీపీ బండ మల్లేశం యాదవ్

ఘనంగా సన్మానం

ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీల పదవీకాలం గురువారంతో ముగియనుండటంతో సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లోని పలు మండలాల్లో చివరి మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఎంపీపీలు, ఎంపీటీసీలు మాట్లాడుతూ.. పదవిలో లేకున్నా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తామన్నారు. ఐదేళ్లలో వారు చేసిన సేవలను పలువురు కొనియాడారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు.



తంగళ్లపల్లి: ఇల్లంతకుంట ఎంపీపీని సన్మానిస్తున్న ఈ పంచాయతీ ఆపరేటర్లు



వేములవాడఅర్బన్: మండల ప్రజాప్రతినిధులను సన్మానించిన అధికారులు

దొడ్డి కొమురయ్య చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి



మాట్లాడుతున్న గుంటి వేణు

సిరిసిల్లటౌన్: ప్రభుత్వం దొడ్డి కొమురయ్య చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు కోరారు. బుధవారం సిరిసిల్లలోని కార్మిక భవనంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గురువారం దొడ్డి కొమురయ్య వర్ధంతి సభను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ సిరిసిల్ల ఇన్‌చార్జి కే.కే. మహేందర్‌రెడ్డి, ప్రొఫెసర్ కోదండరాం, చాడ వెంకట్‌రెడ్డి, తుల ఉమ తదితరులు పాల్గొంటారన్నారు. సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు బొజ్జ కనుకయ్య, వీరవేణి మల్లేశం యాదవ్, గోనె ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న ట్రాఫిక్ ఎస్సై రామచంద్రం

కోనరావుపేట: ట్రాఫిక్ నిబంధనలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని జగిత్యాల ట్రాఫిక్ ఎస్సై, పూర్వ విద్యార్థి పిల్లి రామచంద్రంగౌడ్ అన్నారు. మండలంలోని నిజామాబాద్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్, క్రీడలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, లేకపోతే కొత్త చట్టం ప్రకారం భారీగా జరిమానాలు ఉంటాయన్నారు. వాహనదారులు ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని, వేములవాడలో విలువిద్య, వాలీబాల్, అథ్లెటిక్స్ అకాడమీలు ఏర్పాటు అవుతాయని, వినియోగించుకోవాలని కోరారు. ప్రధానోపాధ్యాయుడు షాబొద్దీన్, మాజీ సర్పంచులు కేతిరెడ్డి అరుణ, నిషాని రవీందర్, సింగిల్‌విండో డైరెక్టర్ బానాపురం రంగారెడ్డి, ఉపాధ్యాయుడు శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రైవేట్‌కు దీటుగా విద్యాబోధన

చందుర్తి: ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యాబోధన అందించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతులను ప్రారంభిస్తున్నట్లు జెడ్పీటీసీ సభ్యుడు నాగం కుమార్ అన్నారు. మండలంలోని ఎన్గల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలను తనిఖీ చేసి, డిజిటల్ తరగతులను ప్రారంభించారు. సమయపాలన పాటించకుండా పాఠశాలకు ఆలస్యంగా వచ్చి ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

బెల్టు షాపులపై ఎక్సైజ్ అధికారుల దాడులు

తంగళ్లపల్లి: మండలంలోని బెల్ట్‌షాపులపై బుధవారం ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు చేశారు. మండెపల్లి, రాళ్లపేట తోపాటు పలు గ్రామాల్లో దాడులు చేసి మద్యాన్ని సీజ్ చేశారు. ఈ విషయంపై ఎక్సైజ్ సీఐ గులాం ముస్తఫాను 'సాక్షి' వివరణ కోరగా దాడులు చేసింది వాస్తవమేనని, సీజ్ చేసిన మద్యం విలువను లెక్కగట్టి గురువారం వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

బాసర ట్రిపుల్ ఐటీకి విద్యార్థుల ఎంపిక



మనోజ్



రఘునందన్



మెహెరా



దూస శ్రీచరణ్



ఆడెపు అక్షయ

సిరిసిల్లఎడ్యుకేషన్: పట్టణంలోని గీతానగర్ జెడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి చదివిన ఐదుగురు విద్యార్థులు ట్రిపుల్ ఐటీ ఎంపికయ్యారు. దూస మనోజ్, మిట్టపల్లి రఘునందన్, బద్దెపూరి మెహెరా, దూస శ్రీచరణ్, ఆడెపు అక్షయ ఉన్నారు. ప్రధానోపాధ్యాయురాలు లోకిని శారద హర్షంవ్యక్తం చేశారు.



మ్యాన రిషిత



శాగ ఐశ్వర్య



మహెక్, వైశాలి

ఎల్లారెడ్డిపేట: మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన ఆరుగురు విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారు. దుమాల జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన శాగ ఐశ్వర్య, అల్మాస్‌పూర్ పాఠశాల నుంచి ధరావత్ రేఖ, పలవిత, బండలింగంపల్లి నుంచి ఎండీ మహెక్, జి. వైశాలి, రాచర్లగొల్లపల్లి పాఠశాలకు చెందిన మ్యాన రిషిత ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించారు.



రుతిక



పులి అక్షయ



లక్కం అక్షయ



అక్షిత



భరత్

కోనరావుపేట: మండలంలోని కనగర్తి, సుద్దాల పాఠశాలల నుంచి విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారు. కనగర్తి ఉన్నత పాఠశాలకు చెందిన జాపదిన రుతిక, పులి అక్షయ ఇద్దరు విద్యార్థులు ఎంపికకాగా హెచ్‌ఎం వినోద్‌కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు. సుద్దాల పాఠశాలకు చెందిన లక్కం అక్షయ, ఎరవెల్లి అక్షిత ఎంపికకాగా హెచ్‌ఎం మంజులాదేవి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఎరవెల్లి దివ్య ఉపాధ్యాయులు అభినందించారు. నిమ్మపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన డి. భరత్ ఎంపికైనట్లు హెచ్‌ఎం ప్రవీణ్‌కుమార్ తెలిపారు.



వెరోనిక



శివమణి



లహరిక



శ్వేత



వైష్ణవి



ప్రనూష

ముస్తాబాద్: మండలంలోని నామాపూర్ మోడల్ స్కూల్ విద్యార్థులు ఏడుగురు బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ అరుణ్‌కుమార్ తెలిపారు. వారిలో కరెడ్ల వెరోనికా, మోతె శివమణి, అదె లహరిక, దుర్సోజు శ్వేత, తౌవిటి వైష్ణవి, జి.ప్రనూష, కె.శ్వేత ఎంపికయ్యారు. ట్రిపుల్‌ఐటీకి విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు. నామాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి ఇల్లందుల సుష్మా, బందనకల్ జెడ్పీ పాఠశాల విద్యార్థి ఎనగందుల ఓంకారి బాసర ట్రిపుల్‌ఐటీకి ఎంపికయ్యారు. ఆవునూర్ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు రొడ్డా చైతాలి, మచ్చ వర్షిణి ఎంపికయ్యారు.



ప్రణీత్



మ్యాన నందిని

బోయినపల్లి: మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్‌లో పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన బోయినపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారని మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ నిమ్మల సుధాకర్ తెలిపారు. 9.8 జీపీఏ సాధించిన శ్రీపతి ప్రణీత్, మ్యాన నందిని బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు ఆయన పేర్కొన్నారు.

గంభీరావుపేట: మండలంలోని ముచ్చర్ల జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు శ్రీసాయి చంద్, నవనీత్ కుమార్, శివసాయి, నరేందర్‌రెడ్డి, ఐశ్వర్యలు బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారు. కొత్తపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన శివలాస్య, ప్రహర్ష, సౌజన్య, శశాంక్, జశ్వంత్, గీతిక, శివాణిలు ట్రిపుల్‌ఐటీకి ఎంపికయ్యారు.

తల్లి చితికి నిప్పపెట్టిన కూతురు

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపే మండల కేంద్రంలో తండ్రి చితికి కూతురే నిప్పు పెట్టింది. మండల కేంద్రానికి చెందిన భల్ల సత్తవ్వ బుధవారం అనారోగ్యంతో మృతిచెందింది. ఆమెకు కొడుకులు లేకపోవడంతో పెద్దకూతురు ఇప్పలపల్లి ప్రభావతి అంతిమసంస్కారాలు నిర్వహించింది. కూతురే నిప్పుపెట్టడంతో అక్కడ ఉన్న వారు కంటతడిపెట్టారు.